GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 2 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# నీటి పన్ను వసూలు మాటలేనా?

- నల్లా బిల్లుల బకాయి రూ.5.60కోట్లు
- వసూలులో అధికారులు, చెల్లింపుల్లో యజమానుల నిర్లక్ష్యం

నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):

భువనగిరి పట్టణంలోని 11వ వార్డులో ఉన్న శ్రీగ్ద కాలనీ శ్రీమంతులు ఉండే ప్రాంతంగా పేరు. చిన్నపాటి ఇల్లు కూడా సుమారు రూ.కోటి ధర పలుకుతోంది. గజం ధర రూ.25వేల పైనే. భారీ భవంతులు, విశాలమైన రహదారులు, గ్రీనరీ, తదితర ఆధునిక హంగులతో పట్టణంలోనే మొట్టమొదటి గేటెడ్ కమ్యూనిటీ కాల నీ. 1918లో ప్రారంభమైన ఈ కాలనీలో సుమారు 60 వరకు ఇళ్లు ఉన్నాయి. పలువురు మునిసిపల్, ప్రభుత్వశాఖల అధికారులు ఈ కాలనీలోనే అద్దెకు ఉంటున్నారు. అంతాబానే ఉన్నా, ఈ కాలనీలోని నల్లా కనెక్షన్లన్నీ అక్రమమే. ఇక్కడి ఇం టి యజమానులు నల్లా బిల్లులను చెల్లించడాన్ని ఏళ్ల తరబడిగా విస్మరిస్తుండ గా, మునిసిపల్ అధికారులు కూడా అదే రీతిన వ్యవహరిస్తున్నారు. అలాగే ఇంటి నెంబర్ కేటాయించని, ఆస్తిపన్ను మదింపు జరగని భవనాలు కూడా ఈ కాలనీ లో ఉన్నాయి. నల్లా కనెక్షన్ల క్రమబద్ధీకరణ, అసెస్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నా మునిసిపల్ అధికారులు స్పందించడం లేదని కాలనీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, కోశాధికారి వెల్లంకి పురుషోత్తంరెడ్డి తెలిపారు. అలాగే మునిసిపల్ సరఫరా చేస్తున్న నీటికి అదనంగా ప్రైవేట్ బోర్ల ద్వారా చేస్తున్న నీటి సరఫరా వ్యయాన్ని కాలనీ వాసులే భరిస్తున్నారని వారు చెబుతున్నారు.

2లో

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


ఫ్రైడే డ్రైడే ను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూ ని నివారిద్దాం

పాత వస్తువులు, కూలర్స్, పూలకుండీలలో నీరు నిల్వ ఉంచరాదు

ఖమ్మం నగరం 3వ డివిజన్ లోని రెయిన్‌బో నగర్ నందు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

9లో

# రోడ్డు ప్రమాదంలో "బిచ్చగాడు" మరణం



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01:** గుర్తు తెలియని వాహనం ఢీకొని దౌల్తాబాద్ లో ఒక బిచ్చగాడు మరణించిన సంఘటన గురించి హత్నూర పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు. దాదాపు 60-65 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని వ్యక్తి దౌల్తాబాద్ మరియు కాసాల శివార్లలో బిక్షాటన చేసుకుంటూ తిరుగుతుండేవాడు. జూలై 30 న రాత్రి 8:30 గంటల సమయంలో, కాసాల దౌల్తాబాద్ గ్రామ శివార్లలోని ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర రోడ్డుపై పడుకుని ఉన్న ఆ వ్యక్తికి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీనివల్ల ఆయన కాలికి గాయాలయ్యాయి. ప్రమాదం గురించి డయల్ 100కి సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, శుక్రవారం ఉదయం 7:41 గంటలకు మరణించాడని పోలీసులు తెలిపారు. మృతుని పేరు, చిరునామా తెలియదు. గీతల టీ షర్టు మరియు లుంగీ ధరించి ఉన్నారు. ఇట్టి విషయం పై కాసాల గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసిని స్వప్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు ఒక ప్రకటన లో తెలిపారు.

# ఇంటి పెద్ద చనిపోయిన మహిళలకు 20000 ఆర్థిక సాయం



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భారత ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని గుండాల మండల బిజెపి అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో పార్టీ కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న పథకాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నవి వాటిని ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రధాన మోడీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు అందులో భాగంగా ఇటీవల ఇంటి పెద్ద చనిపోయిన మహిళలకు 20వేల ఆర్థిక సాయం ప్రధానమంత్రి నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిషర్ మంజూరు పథకం పత్రాలు పంపిణీ చేశారని ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ప్రధానమంత్రి నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిషర్ స్కీం కింద ఇంటి పెద్ద మరణం చెందడం ద్వారా 20000 ఆర్థిక సాయం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని గుండాల మండలం కమిటీ ద్వారా నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ కార్యకర్తలు జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివేకర్ రెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ బుక్క చంద్రశేఖర్ వెంపటి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి గుండాల బూత్ అధ్యక్షులు నల్ల నరేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# వాటర్ నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెందుతాయి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి చుట్టూ ప్రక్కలో నీటిని నిల్వ ఉంచుకోవడం వలన దోమలు వృద్ధి చెంది అనారోగ్య పాలవుతారని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు.ఉ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అర్బన్ మలేరియా స్కీం కార్యక్రమంలో భాగంగా, దోమల నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సు జరిపిన కార్యక్రమంలో ఎంతోమలజీ డిపార్ట్మెంట్ వారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో ఎక్కువ రోజులు వాటర్ నిల్వ ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి దోమ పిల్లలను ఉత్పత్తి అవకుండా చూసుకోవాలని, అలానే దోమ కాటు ద్వారా డెంగ్యూ ఫీవర్ మలేరియా జ్వరం, చికెన్ గునియా, బోదకాలు మెదడు వ్యాపు మొదలగు వ్యాధులు వస్తాయి కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కువ రోజులు నీరు నిలువ లేకుండా చూసుకోవాలనీ, నేటి నిల్వలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచవలెను అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ సాయి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వాల పాలనపై గీతాంజలి పాఠశాల విద్యార్థులకు అవగాహన

**కూకట్ పల్లి, ఆగస్టు 01 (క్రైమ్ మిర్రర్) :** దేశం, రాష్ట్రాలలో ప్రభుత్వాలు ప్రజలను ఎలా పాలిస్తాయన్న అవగాహన కల్పించేందుకు గీతాంజలి స్కూల్లో క్యాబినెట్ ఏర్పాటుచేసి, పాఠశాల స్థాయిలో పాలనా వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని గీతాంజలి స్కూల్స్ ప్రిన్సిపల్ తెలిపారు. ఈ క్రమంలో కూకట్పల్లి వివేకానందనగర్లోని గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్లో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఆసియా అథ్లెటిక్ గోల్డ్ మెడలిస్ట్ నందిని, అకడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్, శివాని కత్తర్ పాల్గొన్నారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని స్కూల్ నిర్వాహకులు పేర్కొన్నారు.




# నూతన ఎస్ఐ తేజంరెడ్డి కి వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ ఘన సన్మానం

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల నూతన ఎస్ఐగా యం తేజం రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు సింగారం రమేష్ తన మిత్ర బృందంతో శాలువా పూలదండతో ఎస్సై కి ఘనంగా సన్మానం చేశారు మండలంలో అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, అక్రమ ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐలయ్య వెంకటేష్ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# నీటి పన్ను వసూలు నీటి మూటలేనా?

నీటి సరఫరాలో కా స్త ఆలస్యం జరిగితే మునిసిపల్ సిబ్బందిపై ప్రతాపాన్ని చూపే ప్రజలు నల్లా బిల్లులను చెల్లించడాన్ని మాత్రం మరుస్తున్నారు. అ దే సమయంలో ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ తదితర పన్నులను జబర్దస్తీగా వసూలు చేస్తున్న మునిసిపల్ యంత్రాంగం నల్లా బిల్లుల ను మాత్రం విస్మరిస్తోంది. దీంతో భువనగిరి మునిసిపాలిటీలో రూ.5.60కోట్ల నల్లాబిల్లుల బకాయిలు పేరుకుపోయాయి. అక్రమ నల్లా కనెక్షన్లను పరిగణనలోకి తీసుకుంటే బకాయి మొత్తం మరింతగా పెరిగే అవకాశం ఉంది.అభివృద్ధి నిధుల కోసం ప్రభుత్వంపై ఆధారపడుతున్న మునిసిపల్ యంత్రాంగం పెండింగ్ నల్లా బిల్లులు, అక్రమ నల్లా కనెక్షన్ల ను క్రమబద్ధీకరిస్తే కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ఏడాది క్రితం ఈ తరహా చేసిన ప్రయత్నంతో అప్పట్లో సుమారు రూ.80లక్షలకు పైగా పెండింగ్ చార్జీలు వసూలయ్యాయి. దీంతో జనరల్ ఫండ్ గలగలమనడంతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. కానీ పలు కారణాలతో అధికారులు వసూళ్ల స్పీడును తగ్గించడంతో భారీ మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయి.ఁవనగిరి మునిసిపాలిటీలో 35 వార్డుల్లో అధికారికంగా 10, 190 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. గృహస్థ నల్లా కనెక్షన్కు నెలకు రూ.100, వాణిజ్య కనెక్షన్లకు రూ.500 బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. అపార్ట్మెంట్ కనెక్షన్లకు ప్రత్యే చార్జీలు ఉన్నా, ఆ దిశగా మునిసిపాలిటీ కనీస ప్రయత్నాలు కూడా చేయలేదని తెలిసింది. కాగా చార్జీల రూపంలో ఏటా డిమాండ్ రూ.1.25కోట్లుగా ఉంది అలాగే కృష్ణా జలాలను సరఫరా చేస్తున్న హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ (హెచ్ఎండబ్ల్యూఎస్)కు నెలకు సుమారు రూ.15లక్షలు, ఏటా రూ.1.70కోట్లు చార్జీలుగా మునిసిపాలిటీ చెల్లించాల్సి ఉంది. సుమారు కోటి రూపాయల వరకు హెచ్ఎండబ్ల్యూఎస్కు భువనగిరి మునిసిపాలిటీ బకాయి పడింది. మునిసిపల్ యంత్రాంగం నిర్లక్ష్యం ఫలితంగా ఏకంగా రూ.5.60కోట్ల నీటి బిల్లులు వసూలు చేయకపోవడంతో బకాయిలుగా పేరుకుపోయాయి. పట్టణ వ్యాప్తంగా సుమారుగా 2వేల అక్రమ నల్లా కనెక్షన్లు ఉంటాయని అంచనా. వాటన్నింటినీ గుర్తించి క్రమబద్ధీకరించగలిగితే మునిసిపాలిటీకి భారీగా ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాగా, నల్లా కనెక్షన్ పీరియడ్ ఆధారంగా రెండు కేటగిరీలుగా రూ.6వేలు, రూ.13వేలు చెల్లింపులతో కనెక్షన్లను క్రమబద్ధీకరించాలని గతంలో కౌన్సిల్ తీర్మానం కూడా జరిగింది. కానీ, ఆ తీర్మానం ఆధారంగా క్రమబద్ధీకరణ జరిగిన నల్లాలు పదుల సంఖ్యలోనే ఉన్నట్టు సమాచారం.

మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐసిసి కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు సామ భాస్కర్ రెడ్డి, మలిదశ ఉద్యమ కారుడు కొవ్వూరు రాకేష్(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



# సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలి

**భువనగిరి, ఆగస్టు01(క్రైమ్ మిర్రర్):** భూమికోసం, భుక్తి కోసం, పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒక్కటి చేసి వారి చేత బంధుకూలు పట్టించి సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నడిచిన పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు, వ్యవసాయ కూలీలు మరోసారి భూ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పిలుపునిచ్చినారు. శుక్రవారం సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. అనంతరం " భూ భారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా " అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు వెట్టి చాకిరికి, దోపిడికి, బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు, భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ దేశంలో అధికారంలో చేపట్టిన బిజెపి గత పది సంవత్సరాల్లో అనేక చట్టాలను మారుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తినే దెబ్బతీయాలనె కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. భారత దేశాన్ని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూడా పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దళారుల రక్షణ కోసం, కార్పొరేట్ శక్తులకు, భూస్వాములకు తిరిగి భూములను అప్పజెప్పడానికి ధరణి అనే చట్టాన్ని తెచ్చి రైతులను, పేదలను ఇబ్బందుల పాలు చేశారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల అనేకమంది పేదలు నూతన పాసుబుక్కులు రాక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా దూరమయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంలో ఉన్న కొన్ని లోపాలను సరిచేసి చట్టాన్ని అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం కూడా ఎత్తివేయాలని అన్నారు. ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో ఆ భూములన్నిటిని సర్వే చేసి ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని, రెండు ఎకరాలు చొప్పున సాగు భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు కృష్ణమూర్తి కూలీల, రైతుల కార్మికుల సమస్యలపై పోరాడి అన్ని వర్గాల ప్రజా నాయకుడిగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని వారి స్ఫూర్తిని కొనసాగించడానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని వారు సూచించారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్యలు మాట్లాడుతూ దళారుల రక్షణ



కోసం తెచ్చిన ధరణి చట్టాన్ని రద్దుచేసి భూ భారతి చట్టాన్ని తేవడాన్ని స్వాగతిస్తున్నామని కానీ గత ప్రభుత్వం అనుసరించిన విధంగా ఈ ప్రభుత్వము తమ విధానాలను అమలు చేయొద్దని సూచించారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా భూమి లేని పేదలను గుర్తించి వారందరికీ ప్రభుత్వ భూములను పంచాలని అన్నారు. ప్రజల చేతికి భూమి వస్తేనే దరిద్రం పోతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, ప్రజల జీవన విధానంలో మార్పు వస్తుందని వారు తెలియజేసారు. దేశంలో నరరూప రాక్షసుడైన మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 500 ఆదివాసి గూడాల్లో ఐదు లక్షల ఎకరాల పైగా భూమి రక్షణ కోసం ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. ఆనాడు కామ్రేడ్ కృష్ణమూర్తి లాంటి వాళ్లు అనేకమంది ప్రజల పక్షాన పోరాడి హక్కులను చట్టాలను సాధించుకున్నారని అన్నారు. ఈనాటి పాలకులు ఆ చట్టాలను, హక్కులను కాలరాయడానికి కపట నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐలు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య పాల్గొని మాట్లాడగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ , ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య , కొండపురం యాదగిరి, నాయకులు బాలరాజు, ఉప్పలయ్య , ప్రభాకర్, రాంబాబు, అంజయ్య పాల్గొన్నారు.

# కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి.

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. వీరితోపాటు కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలం నూతన కమిటీ అన్ని గ్రామాల ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థాన్ నారాయణపురం కన్వీనర్ గా చిలువేరు శంకర్, కో కన్వీనర్లుగా చిలివేరు సైదులు,ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలివేరు యాదయ్య, గుడ్డుపల్లి సత్యనారాయణ, చిలువేరు చిన్నస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు మండల కమిటీ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నూతన కమిటి సమావేశంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి గోపాల్ తాడూరి డిసిఎం ఆంజనేయులు, తాడూరి సత్యం, టౌన్ కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు నరసింహ,సభ్యులు తెలంగాణ బిక్షం, చిలువేరు నారాయణ, చిలువేరు వెంకటేశం, చిలివేరు నరసింహ, చిలివేరు అంజయ్య, చిలువేరు సోమయ్య, మురిదొడ్డి శ్రీను కొట్లూరి నవీన్ చిలువేరు శంకర్, చిలువేరు జంగయ్య, బిక్షమయ్య, చిలువేరు చిలివేరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

- పుట్టినరోజున, నోట్ బుక్స్ ఐడి కార్డ్, బెల్టు పంపిణీ.
- విద్యార్థులకు సామాగ్రిని అందించడం అభినందనీయం::ఎంఈఓ లక్ష్మణ్.
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ లక్ష్మణ్, చేవెళ్ల డివిజన్ నినాదం రిపోర్టర్ నరేందర్ లు అన్నారు. శుక్రవారం నరేందర్ కుమారుడు అయాన్ సిద్దార్థ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధి నాగర్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు పైగా నోటు బుక్స్, పెన్నులు, ఐడి కార్డు, ప్రభుత్వ పాఠశాల లోగో బెల్టులు ఎంఈఓ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానంలో భాగంగా పే బ్యాక్ సొసైటీ నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల విద్యకై ఈ కార్యక్రమం చేశామన్నారు. తమ కుమారుడు అయాన్ సిద్దార్థ్ ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తోటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఈఓ లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నరేందర్ ను అభినందించారు. అంతరం వారిని శాలువతో సత్కరించి అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయురాలు కవిత నాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, విలేజ్ సెక్రటరీ అజీమ్ వెంకటేష్, ముక్తార్ విటల్ గౌడ్ మహమ్మద్ ఆబేద్ సలీం మనీషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి నూతన భవనానికి స్థలం కేటాయించాలి

**తహసీల్దార్ కి జనగాం గ్రామస్తులు వినతి**



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనాన్ని నిర్మించుటకు మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడంతో నూతన భవనాన్ని నిర్మించుటకు గ్రామ కంఠంలోని ఉన్న భూమిని పరిశీలించి ఆరోగ్య ఉప కేంద్రానికి స్థలం కేటాయించాలని గ్రామ ప్రజలు మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసీల్దార్ సానుకూలంగా స్పందించి జనగాం గ్రామంలో ఉన్న గ్రామ కంఠంలో ఉన్న భూమిని పరిశీలించి ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనానికి సరిపడా స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,నాగులపల్లి శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కతట్ల వెంకటేష్, తొలుపూరి యాదగిరి,యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ గ్రామ ప్రజలు శనిగల జంగయ్య,మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీకి బీరువా బహుకరణ

**సంస్థాన్ నారాయణపురం,ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుడి మల్కాపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్ట్ నాయకుడు మన్నె భీమా రెడ్డి జ్ఞాపకార్థం ఆయన పెద్ద కుమార్తె జిట్టా విజయలక్ష్మి, అల్లుడు వీర రెడ్డి, మనవళ్ళు జిట్టా మధుసూదన్ రెడ్డి, మహేష్ రెడ్డి లు 8వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గుడిమల్కాపురం గ్రామ పంచాయతికి బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. మన్నె భీమా రెడ్డి జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి పుష్పాభిషేకం

**అధిక సంఖ్యలో హాజరైన మహిళా భక్తులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో విశేషంగా వివిధ రకాల పూలతో అమ్మవారికి పుష్పాభిషేకం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగయ్య, జిట్టా సాయిలు, వేలుపల్లి వెంకటేశ్వర్లు, బొబ్బల పాండు రెడ్డి, శివకోటి యాదగిరి, బొబ్బల రామ్ రెడ్డి, బుస్సా శ్రీను, బాదం బిక్షపతి, బోడ స్వామి, జిట్ట మల్లేష్, మూడ వేణు, వెంకటాద్రి, వేణుమాధవ్ మహిళా భక్తులు.... పందిరి గీత, వేలుపల్లి సంధ్యారాణి, వాస రాధ, దోర్నాల మంజుల, మందడి హేమలత, సిహెచ్ సుజాత, మందడి మంజుల, ఎం కవిత, వేలుపల్లి నాగమ్మ, ఎం సుజాత, కుమ్మర దేవి, ఎం అరుణ, ఎం పుష్పలత, జి రజిత, శివకోటి లక్ష్మీ, బోనాల పద్మ, బస్సు లక్ష్మి, శివకోటి లలిత తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీం కోర్ట్ ఎస్సీ ఉపవర్గీకరణ తీర్పు పై నిరసన

**కరీంనగర్, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** సుప్రీం వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా కరీంనగర్ జిల్లా కేంద్రం లోని డా.బాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం..తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డా.బాబాసాబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కళ్లకు నల్లని గుడ్డను కట్టి సుప్రీం తీర్పును నిరసిస్తూ మాలలంతా ఐక్యంగా రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని నినాదాలు చేసారు. . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..సుప్రీం ఎస్సీ ఉప వర్గీకరణ తీర్పు అనేది ఎస్సీల ఐక్యత కు, తెలంగాణ రాష్ట్రం తీసుకు వచ్చిన అసంబద్ధమైన వర్గీకరణ జీవో ద్వారా మాలలకు తీవ్రఅన్యాయం జరుగుతున్న దాన్ని కండిస్తూ,బ్లాక్ డే పాటిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వర్గీకరణ అంశం అనేది దేశం లోని అన్ని రాష్ట్రాలలో అమలుకు పార్లమెంటు లో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్ట సవరణ చేయలేక, తెలంగాణ లో మాత్రమే ఐక్యతగా ఉన్న ఎస్సీలలో చిచ్చుపెట్టి ఓట్ల లబ్దికోసం విభజించడానికి మోడీ సుప్రీం కోర్ట్ ద్వారా తీర్పును రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చివర్గీకరణ ఇప్పించ్చారనీ ఆరోపించారు. దానితో రాష్ట్ర ప్రభుత్వంసుప్రీం ఇచ్చిన గైడ్ లైన్స్ ను పాటించకుండా ,సరియైన ఎస్సీల అభివృద్ధి లెక్కలను పరిగణలోకి తీసుకోకుండా..జీవో ను తీసుకోవచ్చి మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వం తక్షణమే మాలలకు జరుగుతున్న నష్టాన్ని నివారించకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రమంతట మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కాడే శంకర్ రాష్ట్ర నాయకులు దామోర్ సత్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, చొప్పదండి మండలం మాల మహానాడు అధ్యక్షుడు కునుమల్ల చంద్రయ్య,రామడుగు మండలం మాల మహానాడు అధ్యక్షుడు పల్లటి చంద్రయ్య, మల్యాపురం మండలం అధ్యక్షుడు పందుగ శీను, జక్కుల బాబు, ఎట్టం కనుకయ్య, ఇరుకుల మహేందర్ ,సంబోజి సునీల్, తాళ్ల దిలీప్, పందుగ సాయి,పాల్గొన్నారు.



## పనుల పునరుగతిని పరిశీలించిన మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు

**పనుల పునరుగతిని పరిశీలించిన మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు**

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో దగ్గరుండి పనుల పర్యవేక్షణ.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలంలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, కస్తూర్బా గాంధీ పాఠశాలలో క్లాస్ రూమ్ లు, బాత్రూమ్స్ ప్రహరీగోడ నిర్మాణం పనుల పురోగతిని, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవిందర్ రావు, మాజీ జెడ్పిటిసి మేదరి యాదయ్య, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మునుగోడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన బోయిన రాము యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. కస్తూర్బా పాఠశాల ప్రాజెక్టు ఏఈ శివాజీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, 46 బాత్రూమ్ లు, 9 క్లాస్ రూమ్ లు, 2 రోజుల్లోనే కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తిచేసారు. విద్యార్థులు ఆడుకునేందుకు క్రీడా స్థలాని సిద్ధం చేస్తున్నామని, ఈ సందర్భంగా వివరించారు. మిషన్ భగీరథ నీటిని కిచెన్ లోకి, విద్యార్థులు త్రాగడానికి ఫిల్టర్ ను అందించారు. అతి తొందరగా 9 క్లాస్ రూమ్స్ ని, కంప్లీట్ చేసి చదువుకునేలా, సెపరేట్ డార్మెంటరీ అందించి, విద్యార్థుల సమస్యలకు మార్గం సుగుమం చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, జంగిలి రవి, మారినేని లూర్దయ్య, ఐతపాక జంగయ్య, మాజీ ఎంపీటీసీ ఎర్పుల శ్రీశైలం, వెంకటంపేట బాలయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడతల కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకులవరం నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సతీరెడ్డి, మేతరి శంకర్, వద్దే వెంకటేష్, ఎస్సి సెల్ కన్వీనర్ సిర్పంగి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు సల్వోజు బిక్షమాచారి, తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంతో బాల కార్మికులకు విముక్తి -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను, వెట్టి చాకిరీతోనే బంధీ అయిపోతున్న పసి బాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేశారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడి శభాష్ నల్లగొండ పోలీసులని నిరూపించుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం, రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో, ప్రతీ ఆరు నెలలకోసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో, బాలకార్మికులు వ్యభిచార కూపంలో చిక్కుకు పోయిన మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని, ఇండస్ట్రియల్ కంపెనీల్లో పనిచేసే వారిని కాపాడేందుకు, ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో, పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్మెంట్, వివిధ డిపార్మెంట్ అధికారుల సమన్వయంతో, టీమ్ లుగా ఏర్పడి ఒక్క జులై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం, వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు, వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలైన బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ, ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవు జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు.





# బీసీ బిల్ సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ.

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 01 :** హైదరాబాద్ ఇందిరా పార్క్ లో బీసీ బిల్ సాధన కోసం తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ నెల 4నుండి 6 వరకు జరగనున్నటువంటి 72 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ ఆంధ్రలో కలిసినటువంటి ఐదు గ్రామపంచాయతీలు గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, ఎటపాక ఐదు గ్రామపంచాయతీ లను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఒంటరి పోరాటం చేస్తున్నారని.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సాధన కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పోరాటం చేస్తున్నారని. ఇందులో ముస్లిం సోదరులకు ఎంత రిజర్వేషన్ ఇస్తున్నారు రేవంత్ రెడ్డి తెలపాలని రేవంత్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇద్దరు ఒకటేనని ఇద్దరు కలిసే నాటకాలు ఆడుతున్నారని రేవంత్ రెడ్డికి తెలంగాణపై ఎటువంటి చిత్తశుద్ధి ఉన్న బిసి సంక్షేమ సాధన కోసం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని. ఆగస్టు 4 ,5, 6 తేదీలలో హైదరాబాదులో ఇందిరా పార్క్ లో జరగనున్నటువంటి 72 గంటల నిరాహార దీక్షను ముంపు ప్రాంతప్రజలు భద్రాచలం నియోజకవర్గం అంత ప్రజలు కూడా విజయవంతం చేయాలన్నారు. ఆంధ్రాలో కలిసినటువంటి రాముల వారి భూములు కూడా తిరిగి తెలంగాణలోకి రావాలి అంటే ఐదు గ్రామపంచాయతీ తిరిగి తెలంగాణలోకి రావాలని వారు అన్నారు

# అన్ని దానాలలో అన్నదానం ఎంతో పుణ్యం

**శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని, పేదల ఆకలి తీర్చే అన్నదానం ఎంతో పుణ్యం అని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. శంకర్పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం నాడు ఫౌండేషన్ సభ్యులు మణికొండ సాయి అశ్విని పుట్టినరోజు సందర్భంగా శ్రావణ శుక్రవారం సు పురస్కరించుకొని స్థానిక రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు ఆవరణలోని కూలీలకు 50 మందికి మంచి రుచికరమైన భోజనాన్ని పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ శ్రావణమాసం పూజల మాసం అని ఇలాంటి పర్వదినాలలో నిరుపేదల అభాగ్యుల ఆకలి తీర్చడం దైవ కార్యక్రమముతో సమానమని తెలిపారు. కాబట్టి మనసున్న దాతలు అందరూ నిరుపేదలకు సహాయం చేయాలని నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు రవీందర్ యాదవ్, బసవరాజ్, వైభవ్ దాతలు సాయి అశ్విని రుద్రంచ్, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.



# వైరల్ ఫీవర్లు, ఇన్ఫ్లుయెంజా వంటి గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి

**భువనగిరి, ఆగస్టు 01(క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారాయి. ఈ నేపథ్యంలో, గృహాలు, కార్యాలయాల పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి, దోమల సంతానోత్పత్తిని అరికట్టాలని ప్రజలను ఆరోగ్య శాఖ కోరింది. డెంగ్యూ దోమలు పగటిపూట కూడా కుట్టే అవకాశం ఉన్నందున, కిటికీలు, తలుపులకు దోమ తెరలు అమర్చుకోవాలని, పడకలు, ఉయ్యాలలకు కూడా దోమల వలలు ఉపయోగించాలని సూచించారు. దోమల నివారణ మందులను వాడాలని, ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు.



**నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు..**

గ్యాస్ట్రోఎంటెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల కేసులు కూడా పెరుగుతున్నందున, ప్రజలు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని ఆరోగ్య శాఖ ఆదేశించింది. భోజనానికి ముందు, తర్వాత చేతులను శు భ్రంగా కడుక్కోవాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినడం పూర్తిగా మానుకోవాలని సూచించింది.

**గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తత..**

వైరల్ ఫీవర్లు, ఇన్ఫ్లుయెంజా వంటి గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. "అనారోగ్యంతో ఉన్నవారితో కరచాలనం చేయకుండా ఉండటం, చేతి శానిటైజర్లను ఉపయోగించడం, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు రుమాలు ఉపయోగించడం వంటి ప్రాథమిక దగ్గు నియమాలను పాటించాలి" కౌన్సిలర్ పంగ రెక్క స్వామి అన్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.ప్రతి వారం 'శుక్రవారం డ్రై డే' ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి, మాజీ కౌన్సిలర్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, అంగన్వాడీ టీచర్ నాగమణి, కోప్షన్ సబితాగోపాల్,సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, అంగన్వాడీ నాగమణి, గొర్రెంకల లక్ష్మి, హామీద్,జవాన్,నర్సింగరావు, సత్యనారాయణ,వార్డు ఆఫీసర్ సబిత తేజశ్రీ,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# తమపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్కు బి ఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** తమపై తప్పుడు ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు బ్యానర్లు పెడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ మహిళా కార్పొరేటర్లు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించి రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ గత కొంతకాలంగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరియు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ తో పాటు కొంతమంది కాంగ్రెస్ నాయకులు తమపై దుశ్రప్రచారం చేస్తూ తప్పుడు పోస్టు సోషల్ బ్యానర్లో పెడుతున్నారని వాళ్లపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ను కోరినట్లు తెలిపారు. అలాగే బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం లో తమపై దాడికి పాల్పడ్డ వారిని పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకొని అల్వాల్ సీఐ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు కార్పొరేటర్లు మెకల సునీత రాము యాదవ్, చింతల శాంతి శ్రీనివాసరెడ్డి కార్పొరేటర్ సబిత కిషోర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్, బైరూ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు రఘు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మందక్రిష్ణ మాదిగ.

**కోదాడ ఆగస్టు 01 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షుడు, మాదిగ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఇటీవలి కాలంలో మృతి చెందగా, సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టులు 50వేల రూపాయలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా రఘు భార్య పడిశాల మౌనికాకు 50వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎంజెఎఫ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాడిన పడిశాల రఘును ఎమ్మార్పీఎస్ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని రఘు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండదండలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. రఘు భార్య మౌనికను ఆదుకునేందుకు ప్రభుత్వంతో మాట్లాడతా అంటూ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో.. ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు బంక వెంకటరత్నం జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజు, హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షులు చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, బయ్యారపు రవీంద్ర, రాకేష్ ,ఆంజనేయులు,ఆలూరి చరణ్, తదితరులు పాల్గొన్నారు.





# సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు.



**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 01 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్‌లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా, మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి, దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల బాయ్స్ కళాశాలలో ఇంటి దొంగలా పనినా, బయటి వ్యక్తులా పనినా

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా సాయి నగర్ కాలనీలో ఉండే తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ కాలేజీలో కంప్యూటర్లో చోరీ అయ్యాయి . వనపర్తి పట్టణం సాయి నగర్ కాలనీలో ఉండే తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీలో అనునిత్యం కాలేజీ స్టాఫ్,సెక్యూరిటీ సిబ్బంది నిఘాలో ఉండే కాలేజీలో 10 కంప్యూటర్లో చోరీ జరగడంపై అధికారులు ఫైర్ అయ్యారు.కాలేజీ ప్రిన్సిపల్ కంప్యూటర్లు మాయం అయినట్లు విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వగా రెండు రోజుల క్రితం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆర్ ఎల్ సి అధికారి ఖాజా బహుద్దీన్, విజిలెన్స్ అధికారులు కళాశాలను సందర్శించి ఆరా తీయగా జులై నెల 23వ తేదీన కంప్యూటర్లో చోరీ జరిగినట్లు కాలేజీ ప్రిన్సిపల్ అధికారులకు సమాచారం తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి చోరీకి గురి అయిన కంప్యూటర్లను ఇంటి దొంగల పనినా , లేదా బయట వ్యక్తుల పనినా దృష్టి పెట్టి రికవరీ అయ్యేలా చర్యలు చేపడతామని వారు అధికారికి తెలిపారు. కొద్దిరోజుల క్రితం కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బ్యాటరీల చోరీ జరిగింది. చోరీకి బాధ్యులు ఎవరని విషయం తెలకముందే అదే మైనార్టీ కాలేజీలో కంప్యూటర్లో మాయంపై చర్చనీయాంశమైంది.

**సీసీ కెమెరాల నిర్వహణ లోపం.**

కాలేజీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినా.. వాటి నిర్వహణపై అధికారులు, సిబ్బంది సరైన దృష్టి సారించకపోవటంతోనే చోరీ జరిగినట్లు తెలుస్తుంది, ఇటీవల కాలేజీలో సీసీ కెమెరాలు,ఫర్నిచర్, టీవీ ధ్వంసంకు గురయ్యాయి వందల సంఖ్యలో ఉండే విద్యార్థులు కాలేజీలో సీసీ కెమెరాలు పని చేయకపోవడంపై కాలేజ్ ప్రిన్సిపల్ నిమ్మకు నిరత్తినట్లు ఉండడంపై అధికారులు అసహానానికి గురి అయ్యారు. కాలేజీలో ఇంత తతంగం




జరుగుతున్న పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చెయ్యకపోవడం, జిల్లా మైనార్టీ అధికారికి సమాచారం ఇవ్వకపోవడంలో ఉన్నా ఆంతర్యం ఏంటని కోసమెరుపు. మైనార్టీ గురుకుల కాలేజీలో చోరీ ఘటన రెండు రోజుల క్రితం మా దృష్టికి వచ్చింది, కాలేజీ ప్రిన్సిపల్ చోరీ ఘటనపై ఆరా తీయగా ఈనెల 23వ తేదీన చోరీ జరిగినట్లు ప్రిన్సిపాల్ కు చోరీ జరిగిన విషయం తెలుసు అయినా సమాచారం ఇవ్వలేదు 12 కంప్యూటర్లు ధ్వంసం అయినట్లు కూడా ప్రిన్సిపాల్ కు తెలుసు సమాచారం ఇవ్వకుండా విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయడానికి వచ్చినప్పుడు విషయం తెలిసింది. చోరీ జరిగి వారం రోజులు అవుతున్న ఎందు౨ సమాచారం ఇవ్వకుండా మౌనంగా ఉండిపోయారని దానిపై ప్రిన్సిపాల్ కు మెమో జారీ చేసాము అని అన్నారు. ప్రిన్సిపాల్ లెటర్ పెట్టండి అని చెప్పితే నిన్న సెక్రటరీ కి రాసిండు ఆయన లెటరు మాకు కూడా ఈ రోజే వచ్చింది.చోరి ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఈరోజు పోలీస్ స్టేషన్లో ప్రిన్సిపాల్ ను కంప్లైంట్ ఇవ్వమని చెప్పాము ...



# 54 మంది బాలకార్మికులకు విముక్తి.

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 01 :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -%శ×% విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ ముస్కాన్ %శ×% విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -%శ×% కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 44 మంది మగ పిల్లలు, 10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని, 13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ -%శ×% లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్బంగా ఎస్పీ అభినందించారు.

# గొర్రెలకు, పశువులకు నీలి నాలుక వ్యాధి నిర్మూలన టీకాలు

**పశు వైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ప్రజలు, పశువులలో వచ్చే నీలి నాలుక వ్యాధికి టీకాలు వేయించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నేటి నుండి 8వ తేది వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, గొర్రెలకు పశువులకు నీలి నాలుక వ్యాధి నిర్మూలనకు టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మండలంలో 6070 గొర్రెలకు పశువైద్య సిబ్బంది ఎల్లేష్, పసియుద్దిన్, శివ, టీకాలు ఇచ్చామని పేర్కొన్నారు.





# మూగజీవాలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని అంబాల గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అంబాల గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి టీకాలు శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి యాకుబ్ ప్రారంభించి మాట్లాడుతూ ఈ సీజన్లో మూగజీవాలకు గొర్రెలు మేఘాలకు నీలి నాలుక వ్యాధి సోకే అవకాశం ఉన్నందున ప్రభుత్వ అందిస్తున్న ఈ టీకాలను రైతులు ఉపయోగించుకొని నీలి నాలుక వ్యాధి రాకుండా నిర్వహించుకోవచ్చునని అన్నారు ఇందులో భాగంగా దశలవారీగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి లబ్ధిదారులు సకాలంలో హాజరై టీకాలు మూగజీవాలకు వేయించాలని అన్నారు సుమారుగా 827 జీవాలకు టీకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గుండాల మండల పశు వైద్య సిబ్బంది వి ఏ రాజు గోపాల మిత్రులు గోవింద్ కృష్ణ శీను నరేష్ గొర్ల కాపరులు పాల్గొన్నారు

# తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ ఎస్సీ కాలనీ నుండి వడ్డెర కాలనీ వరకు నిర్వహించి, అనంతరం అంగన్వాడీ పాఠశాలలో సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి మాట్లాడుతూ తల్లులకు గర్భిణీలకు, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి. తల్లిపాల,యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, తల్లి పాలు అమృతంతో సమానమని, ఇట్టి పాలలో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ ఉంటదని అన్నారు.డబ్బా పాలు వద్దు అని,కేవలం 6నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలి అని ఇతర పానీయలు ఇవ్వకూడదని తెలిపారు 6నెలలు నిండిన తరువాత అనుబంధఆహారం పెట్టాలని రెండు సంవత్సరాల బిడ్డకు తల్లి పాలు కొనసాగిస్తూ. అనుబంధ ఆహారం ఇవ్వాలని వివరించారు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లి క్యాన్సర్ బారిన పడదు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపెర్వైజర్స్ శమీమ్, యాకు పాషా బేగం పి హెచ్ ఎన్ సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు,కరుణ,వనజా అంగన్వాడీ టీచర్లు ఆశలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని కలిసిన కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్

**కోదాడ ఆగస్టు 01 ( క్రైమ్ మిర్రర్ ):** స్థానిక కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కలిసి, జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పిడమర్తి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. జర్నలిస్టుల యూనియన్ జిల్లా నాయకులు కారింగుల అంజన్న గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా అంజన్న గౌడ్ మాట్లాడుతూ... గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడకు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొంతమంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారని, ఈ నేపథ్యంలో అప్పటినుంచి ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలుపుతూ సేవ చేస్తున్నటువంటి జర్నలిస్టులను ఆదుకోవాలని ఈ క్రమంలో అర్హులైన జర్నలిస్టులకు



ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని అలాగే ఇటీవల మృతి చెందిన జర్నలిస్ట్ పడిశాల రఘు కుటుంబాన్ని సైతం ఆదుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మనవి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణ చంద్రరావు,కే.సైదులు,సురేష్, రాము, మరికంటి లక్ష్మణ్, వెంకన్న, టి.నాగారజు,శ్రీకాంత్, గోపాల్,టి. లక్ష్మణ్,నజీర్, శేఖర్, సంపత్,నాగరాజు,మదు తదితరులు పాల్గొన్నారు....

# మోడల్ స్కూల్ అవినీతి చిట్టాను దులిపిన అధికారులు.

**మాజీ ఎంపీపీ రాజు గౌడ్, ఫిర్యాదుపై స్పందించిన విద్యాశాఖ.**

**జరుగుతున్న అక్రమాలపై పిఆర్ఆర్ చైర్మన్ పాండురంగారావు ఉత్తరాలు.**

**మొత్తానికి నివేదిక సమర్పించిన విచారణ అధికారులు.. సస్పెండ్ చేస్తూ ఆర్డర్స్.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** మర్రిగూడ మాజీ ఎంపీపీ, బారాస పార్టీ రాష్ట్ర నాయకులు రాజు గౌడ్, పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, మర్రిగూడెం మోడల్ స్కూల్ లో జరిగిన అవినీతి అక్రమాలపై, విద్యాశాఖ రాష్ట్ర డైరెక్టర్ నవీన్ నికోలస్ కు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు, మోడల్ స్కూల్ నందు విచారణ చేపట్టిన అధికారులు, ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణిని సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వివరాలలోకి వెళ్తే, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శివస్వరూపారాణి, నిధుల దుర్వినియోగంపై రాష్ట్ర డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ కి, గతనెల 25వ తేదీన వారి కార్యాలయంలో కలిసి చేసిన పిర్యాదు మేరకు, 28వ తేదీన విచారణ చేపట్టిన నివేదిక ఆధారంగా, రాష్ట్ర డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ ఆదేశాల మేరకు, ఆమెను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర మోడల్ స్కూల్ అదనపు డైరెక్టర్ శ్రీనివాసచారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అనంత రాజు గౌడ్ మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారి విధుల పట్ల బాధ్యతయుతంగా నడుచుకోవాలని, ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా విధులు చేపట్టాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో అనాపైసా అవినీతి జరిగిన ఊరుకునే ప్రసక్తి లేదని వారు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చేసిన అవకతవకలను, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ వెంటనే స్పందించి, విచారణ చేపట్టి అవినీతి అక్రమాలకు



పాల్పడిన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయడం పట్ల నవీన్ నికోలస్ ఐఏఎస్ కు, విచారణ చేపట్టిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఒక అవినీతి తిమింగలాన్ని మండలం నుండి తరలికొట్టిన అనంతరాజు గౌడ్ పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, అధికారులకు పంపిన ఉత్తరాలు ఇందుకు కూడా కారణాలు కావటంతో పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకృష్ణ భగవాన్ విగ్రహం ఏర్పాటు సంతోషకరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మంత్రాల చెరువు కట్టపై కామదేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహం నిర్మాణం కొరకు స్థలం కేటాయింపులో సహకరించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి గృహంలో కలిసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపిన మీర్పేట్, జిల్లేలగూడా యాదవ కులస్తులు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ యాదవ కులస్తులందరూ మంత్రాల చెరువు దగ్గర కామధేను సహిత శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహం నిర్మాణం చేపట్టాలని ముందుకు రావడం చాలా సంతోషకర విషయమని, చందన చెరువు వద్ద అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలు నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని యాదవులు కూడా సాధ్యమైనంత త్వరగా విగ్రహం నిర్మాణం పూర్తి చేయాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ విగ్రహం నిర్మాణం కమిటీ సభ్యులు జెనిగె జంగయ్య యాదవ్, బచ్చనబోయిన కాశిరాంయాదవ్, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, అబ్బనమోని గోపి యాదవ్, వర్దం నాగేశ్ యాదవ్, జెనిగె శ్రీశైలం యాదవ్, రాసాల నర్సింగ్ రావు యాదవ్, మద్ది యాదగిరి యాదవ్, తొలిసూరి నర్సింహ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, బెల్లి మల్లేష్ యాదవ్, మెట్టు సూదిప్ యాదవ్ లు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తాం

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, ఆగస్టు 01 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్ కాలనీ లో డ్రైనేజీ, సీసీ రోడ్ల కు సంబంధించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ లోని ఒక గల్లీలో డ్రైనేజీ, మూడు సీసీ రోడ్లు పెండింగ్ ఉన్నాయని అన్నారు. సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్ వేయించి, బడ్జెట్ మంజూరు చేయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అభివృద్ధి కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, కాలనీ అధ్యక్షులు అంజయ్య యాదవ్, సెక్రటరీ కె.రమేష్, ఆర్.ఆంజనేయులు, కోటేశ్వరరావు, ఎల్.రాజు, పి.పోచయ్య, తాత బాబు, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, స్వరూపా, దేవి, యోగేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర్ణిమ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (క్రైమ్ మిర్రర్) :** టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కార్యాలయం అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బండి రమేష్ పాల్గొని పౌర్ణిమచేత కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, మధు, నరేష్, అశోక్ చారి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 01** మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీ జి డబ్లయూ ఎస్ డబుల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టీ యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ముందుగా షీ టీం మరియు ఏ హెచ్ టీ యు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, రైల్వేస్టేషన్, బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని



సూచించారు. మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టీ యు సిబ్బంది భాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టీ యు మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము,ఏఎస్సై నాగయ్య,మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో బ్రీత్ హాస్పటల్ పై చట్టపరమైన చర్యలు, మూసివేత

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్ సిబ్బంది మయూరి సెంటర్ లోని బ్రీత్ హాస్పటల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి హాస్పటల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ఆసుపత్రిని మూసివేశారు.జూన్ 23 న కే.శ్రీదేవి(34) సంవత్సరాలు తల్లాడ వాస్తవ్యురాలు ఖమ్మం మయూరి సెంటర్ లోని బ్రీత్ హాస్పటల్'లో అస్వస్థతతో చేరగా అక్కడి డాక్టర్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన సంధర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తీవ్రంగా మందలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతి బాయి మరియు సిబ్బంది ఆసుపత్రిలోని డాక్టర్ సిబ్బంది సేవల తీరులో నిర్లక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రిని మూసివేశారు. అక్కడ వున్న పేషంట్లను జాగ్రత్తగా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు.

**నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పటల్ మూసివేత**

ఖమ్మం వైరా రోడ్ లోని మార్వెల్స్ హాస్పిటల్ లో గతంలో సుమారుగా 168 మంది పేషంట్లకు చికిత్స అందించినట్లుగా నకిలీ




బిల్లులను సృష్టించి ముఖ్యమంత్రి సహాయనిధికి వైద్య ఖర్చుల నిమిత్తం సమర్పించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్ మరియు సిబ్బంది మార్వేల్ హాస్పటల్ లో పూర్తిస్తాయి తనిఖీలు నిర్వహించి తప్పుడు నకిలీ వైద్య బిల్లులు సమర్పించినట్లుగా తేలడంతో ఆసుపత్రిని మూసివేశారు.అక్కడ వున్న పేషంట్లను జాగ్రత్తగా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు. ఇందుకుగాను సమీప పోలిస్ స్టేషన్ లో మార్వేల్ డాక్టర్ పై కేసును నమోదు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

# ప్రముఖ ఛానల్ సీనియర్ జర్నలిస్ట్ ఔధార్యం.

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్)::** విధి నిర్వహణలో భాగంగా ఓ ప్రముఖ ఛానల్ జర్నలిస్ట్ బ్యూరో స్థాయిలో హైదరాబాద్ నుండి కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొంటారు. ఈ క్రమంలో పరిగి కొడంగల్ చౌరస్తా సమీపంలో గల, గంగపుత్ర స్మశాన వాటికలో తల దాచుకుంటున్న ఓ వృద్ధుడు, ఇద్దరు చిన్నారులను గమనించాడు. స్మశాన వాటికలో వారు ఎం చేస్తున్నారని పరిశీలించిన జర్నలిస్ట్ వారి దగ్గరికి వెళ్లి వివరాలు అడిగాడు. సదరు బాధితులు చెప్పిన మాటలు విని చలించి పోయిన ఆయన, వారికి సహాయం చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాడు. వృద్ధ వయసులో ఉన్న నారాయణను, మూగ బాలుడైన ఆంజనేయులును చూసి చలించిపోయాడు. వారికి వెంటనే తన వద్ద ఉన్న మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వారికి అందిస్తాడు. అంతటితో ఆగకుండా అట్టి విషయాన్ని తెలంగాణ ముఖ్యమంతి



రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తాడు. జర్నలిస్ట్ ద్వారా విషయం తెలుసుకున్న సిఎం స్థానిక రెవెన్యూ అధికారులను ఆరా తీసారు. వెంటనే గంగపుత్ర స్మశాన వాటిక వద్దకు వెళ్లిన రెవెన్యూ అధికారులు, అక్కడి పరిస్థితులను తెలుసుకొని, బాధితుల నుండి వివరాలు సేకరించి, వెంటనే వారికి ఉండడానికి ఇళ్లు, వృత్తి కోసం ఎలక్ట్రిక్ రిక్షా సాంక్షన్ చేశారు. ఇద్దరు చిన్నారుల విద్యకోసం ప్రత్యేక దృష్టి పెట్టి, గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు చేయించారు. మానవత్వాన్ని చాటుకున్న జర్నలిస్ట్ పై ప్రజలు ప్రశంసలు కురిపించారు.



**అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న పాపి రెడ్డి గారి రఘునందన్ రెడ్డి శంకర్పల్లి**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** కర్నూలు జిల్లా అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని శంకర్ పల్లి కాంగ్రెస్ నాయకులు పాపిరెడ్డిగారి రఘునందన్ తన కుటుంబంతో శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందంరెడ్డి మాట్లాడుతూ.. శ్రీలక్ష్మి నరసింహ స్వామి నీ అహోబిలంలో స్వామివారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు

## అంగన్వాడీల సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మక్క పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాజుపేట, రామచంద్రుని పేట,మల్లూరు సర్కిల్ కు చెందిన 100 మంది అంగన్వాడి టీచర్లు , ఆయాలు సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క సమక్షంలో సీఐటీయూలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్య పోరాటాలే శరణ్యమని గతంలో అంగన్వాడీలు సిఐటియు నాయకత్వంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ఇప్పుడున్న కొన్ని సౌకర్యాలు సాధించడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ స్కూల్ ప్రారంభిస్తున్నామని ప్రభుత్వం చెప్పిందని అంగన్వాడి సెంటర్లలో ప్రీస్కూల్ దీనివల్ల ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు సరిత, భాగ్యలక్ష్మి , లక్ష్మీనరసింహ, మల్లికార్జున, ప్రభావతి, రమ, వెంకట నరసమ్మ, తార, వాణిశ్రీ, నాగలక్ష్మి, వెంకాయమ్మ, ఆదిలక్ష్మి ,వజ్ర ,శశి, విజయలక్ష్మి భాగ్య తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రెయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రేర్ మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, కూలర్లు, కుండలు, పాత టైర్లు, సీసాలు, నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమల లార్వా



పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లక్షల పి ఎం సి నిధులు వచ్చిన అబివృద్ధి కి నోచుకోని నాంపల్లి ఆదర్శ పాఠశాల



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాగంగా చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర నాంపల్లి కి చేరుకోవడం జరిగింది. ఈ యాత్ర కు ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు నాంపల్లి ఆదర్శ పాఠశాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ బోధించడానికి ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు సిలబస్ కోల్పోతున్నటువంటి పరిస్థితి ఉందని సైకిల్ యాత్ర దృష్టికి తీసుకురావడం నాంపల్లి ఆదర్శ పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి సైకిల్ యాత్ర బృందం ధర్నా చేయడం జరిగింది. నాంపల్లి ఆదర్శ విద్యార్థులకు పాఠాలు జరగకుండా విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు పోతాయని ప్రశ్నించారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు కూడా అందరికి అందలేదని, ఆదర్శ పాఠశాలలో పేద మధ్య తరగతి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనంలో వారానికి ఒక్క కోడి గుడ్డు మాత్రమే పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది. అన్ని రూములలో ఫ్యాన్స్ సౌకర్యాలు, బెంచీలు సరిపడా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని పాఠశాలలకు పి ఎం సి నిధులు గత మార్చి నెలలో విడుదల కావడం జరిగింది. అందులో భాగంగా నాంపల్లి ఆదర్శ పాఠశాలకు 16 లక్షల 4230 రూపాయలు రావడం జరిగింది. అయినా నాంపల్లి ఆదర్శ పాఠశాలలో ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న రీతిలో నాంపల్లి ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన మర్రిగూడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ అయిన విషయం తెలిసిందేనని నాంపల్లి ఆదర్శ పాఠశాలలో కూడా ఆదర్శ పాఠశాలల ఏడి హైదరాబాదు వారు నల్గొండ జిల్లా కలెక్టర్ నాంపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శించి అవినీతి అక్రమాలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వాన్ని, జిల్లా విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ విద్యావ్యవస్థ కి మచ్చ తెస్తున్న నాంపల్లి ఆదర్శ పాఠశాల పియంసి నిధులపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సందర్శించిన సైకిల్ యాత్ర డిమాండ్ చేస్తుంది. తక్షణమే నాంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు అందించాలని పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన విద్యాశాఖ పై అధికారులకు తెలియజేస్తున్నాం లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య, స్పందన, కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, వీరన్న, జగన్, జగదీష్,మణి, ప్రవీణ్, రాకేష్, ప్రణీత్, ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.